# కర్నూలు । నంద్యాల

# వార్త







## చాగంటి ప్రవచనాలకు హాజరైన వేలాది మంది..

- ఇండియాబుక్ ఆఫ్‌ది రికార్డుకు ఎంపిక
- ఓంకారనాద స్వరంతో దద్దల్లిన ప్రాంగణం
- ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరు





**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలో మంగళవారం రాత్రి 7 గంటలకు ప్రారంభమైన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు ప్రవచనాలు వినేందుకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నలుమూలల ప్రాంతాల నుంచి వేలాది మందిగా తరలివచ్చారు. నంద్యాల పట్టణంలోని ప్రధమనందీశ్వర స్వామి దేవాలయ ప్రాంగణ సమీపంలో నిర్వాహకులు శివకుమార్‌రెడ్డి, శివప్రసాద రెడ్డి, దామోదర్‌రెడ్డి,గోళ్ళ సుదర్శనంలు ఏర్పాటు చేసిన ఈబృహత్తర కార్యక్రమానికి సుమారు 40 వేల మంది భక్తులు హాజరయినట్లు నిర్వాహకులు తెలిపారు. మన ఊరు, మనగుడి, మనబాధ్యత అధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈకార్య క్రమాన్ని ఒక క్రమమైన పద్దతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి, డాక్టర్లు గెలివి 2లో

## జోరుగా..హుషారుగా.. షికారు పోదమా..!

- హాయిహాయిగా ఢిల్లీకి వెలదామా..
- గతవారం రోజులుగా 20 నుండి ముప్పైకి పైగా అంగన్‌వాడి వర్కర్లు(టీచర్లు) విధులకు గైర్హాజరు..
- స్త్రీ,శిశు సంక్షేమ శాఖకే సమాచారం ఇవ్వకుండ షికారు..
- పౌష్టికాహారం అందించే వారు లేక వెనుదిరుగుతున్న గర్భిణులు, పిల్లలు, బాలింతలు..



జోరుగు..హుషారుగా..షికారు పోదమా..హాయి..హాయిగా..ఢిల్లీకి వెళదామా జోరు..జోరుగా..అంటూ గత వారం రోజులుగా ఆదోని నియోజకవర్గానికి చెందిన అంగన్‌వాడి వర్కర్లు(టీచర్లు) విధులకు గైర్హాజరై దేశ రాజధాని,డిల్లి గేట్,తాజ్‌మహల్,మనాలిలో షికార్లు కొడుతున్న కాంతి చిత్రాలు,సోషల్ మాధ్యమంలో వారి సొంత గ్రూపులలో స్టేటస్‌లో ముఖ పుస్తక మాధ్యమంలో చక్కర్లు కొడుతున్న క్రాంతి చిత్రాలు సొంత శాఖలోనే జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వీరు షికారుకెళ్లింది పైస్థాయి అధికారుల దగ్గర సెలవు అనుమతులు తీసుకుని కాదు..ఏ అనుమతులు లేకుండ..అనుమతులు తీసుకునే అవసరం మాకేంటి, మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ షికార్లు కొడుతున్నారు. ఈ అంగన్‌వాడి కేంద్రాల్లో సంబందిన వేలమంది పిల్లలు,తల్లులు,బాలింతలకు చెందిన బెనిఫిషయర్లు గత వారం రోజులుగా సరైన పౌష్టికాహారం అందక పిల్లలను చూసికునే వారు లేక కొన్ని సెంటర్లు మూతబడివుంటే మరికొన్ని సెంటర్లు 2 నుండి 5మద్యన పిల్లలతో నత్తనడకన నడుస్తుంది. ఇంకొంతమంది ఢిల్లీలో చక్కర్లు కొడుతున్న వారిపైనే చర్యలు తీసుకోలేకపోతున్నారు. గల్లీలో ఉండే మా అంగన్‌వాడి కేంద్రాలకు తనిఖీలు ఎవరు వస్తారు అనే ధీమాలో ఉన్నారు. వివరాల్లోకి వెళితే

ఆదోని,ఏప్రిల్ 4,ప్రభాతవార్త రాష్ట్రంలో గర్భిణిస్త్రీ నుండి 5సం॥లలోపు శిశువు వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్ వాడి సెంటర్ల ద్వారా పౌష్టికాహా రాలతో పాటు విద్యను అందచేస్తు న్నాయి. ఈ మేరకు వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రతిఒక్క తల్లి,శిశువు ఆరోగ్యం గురించి మరో అడుగు ముందుకేసి చిక్కీలు, గుడ్లు,పాలు,పిండి మాత్రమే కాకుండ వైఎస్సార్ సంపూర్ణ పౌష్టికాహారాలు రోజుకో మెనూ రూపంలో ఇలా ఎన్నో క్షేత్రస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా అందిస్తూ ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలందరి ప్రభుత్వం అంటూ రాష్ట్ర ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపిస్తున్నా కానీ దేవుడు కరుణించాడు పూజారి అడ్డుకు న్నాడన్న తీరులో ఆదోనిలో శికారుకు వెళ్లిన కొన్ని అంగన్ వాడీలలో నడుస్తుంది. కిందిస్థాయి ఉద్యోగుల తీరుతోనే పైస్థాయి అధికారుల పర్యవేక్షణ లేకనో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఆదోనిలో కొన్ని అంగన్ వాడి కేంద్రాలలో నిర్లక్ష్యం వలనో, అలసత్వంతోనో షికారుకు వెల్లడం వలనో ప్రభుత్వ విధివిధానాలకు తూట్లు పొడిచి నీరుగార్చే పరిస్థితి బెనిఫిషియర్లకు వచ్చింది. అంగన్‌వాడీలు మావే..శిశు సంక్షేమ శాఖ మా చేతిలోనే ఉంది..డివిజన్ స్థాయి మొదలు.. జిల్లా అధికారుల వరకు అంతా మేము చెప్పినట్టు వినవలసిందే నంటూ దేశ రాజధానికి వారం కింద సుమారు 20నుండి 30మంది వరకు వర్కర్లు(టీచర్లు) షికారుకెల్లారని ఆదోనిలో కోడైకూ స్తుంది. వారు రావడానికి మరో వారం పడుతుందేమోనన్న విషయం కూడా ఆయా వార్డు నాయకులకు,రెండో వైస్ చైర్మన్‌కి కూడా తెలిసినా ఏ ఒక్కరు నోరుమెదపడం లేదు. ఏ అంటే మీటింగు ఉంది వెల్లారంట అంటున్నారు. ఏ మీటింగు అంటే ఎవరికీ సరైన స్పష్టత ఏదు. వింతేమిటంటే ఈ విషయంపై స్థాయి అధికారులు,నాయకులు ఎవరిని అడిగినా మాకు తెలియ దంటూ సమాదానం ఇస్తూ జారుకుంటున్నారు. మీటింగు అని చెప్పి కేవలం ఆదోనిలోనే వెళ్లారా.. జిల్లా వ్యాప్తంగా వెళ్లారా.. అన్నది చిదంబర రహస్యం..? వారం రోజులుగా ఇంత వింత షికారు జరిగినా అంగన్‌వాడి సూపర్‌వైజర్లకు తెలియదా..?తెలిసినా..పైస్థాయి అధికారులకు సమాచారం ఇవ్వలేదా..? సమాచారం అందించినా పైస్థాయి అధికారులు తెలిసి తెలియనట్లుగా ఉన్నారా..? తెలిసినా మామూళ్ల మత్తులో ఏమైనా ఉన్నారా..?అనేది మాత్రం అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ఈ వింత షికారు కథ గురించి పైస్థాయి అధికారులను అడిగితే ఒకరో..ఇద్దరో.. ఒకటి రెండు

## సేవ చేయడానికే.. రాజకీయాల్లోకి వచ్చా..?



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 4, ప్రభాతవార్తః** నంద్యాలలో ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత నిత్యం ప్రజల్లో కలిసి పోయేవాడు. గత ఎన్నో సంవత్సరాల నుంచి రాజకీయాలకు అతీతంగా శిల్పా సేవ సమితిని స్థాపించి నేటికి నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ పేద ప్రజలకు అసరగా నిలుస్తున్నారు. నిరుపేదలకు శుద్ద జలాలను అందిస్తున్నారు. రైతులకు క్రిమిసంహారక మందులు, వడ్డీలేని రుణాలు, శిల్పా సహకార్ నుండి సరసమైన తక్కువ ధరలతో సరుకులు అందిస్తున్నారు. నేడు తన తనయుడు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉంటూ ప్రజలకు తనదైన శైలీలో సేవలు కొనసాగిస్తున్నారు. తండ్రి అడుగుజాడల్లో నడచడం పరిపాటి. నంద్యాల అభివృద్ధికి పునాదులు వేశారు. ఏప్పుడు అభివృద్ధి జరగని నేడు ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ప్రజల మనస్సులో సక్సెస్‌గా నిలిచారు. మంచిచేస్తుంటే ప్రతిపక్ష నేతల్లో విషజ్వాలలు మలుచుకున్నాయి. మెడికల్ కళాశాల, ఆసుపత్రి నిర్మాణం, ఇళ్ళపట్టాలు పంపిణి చేయకుండా కోర్టుకెళ్లడం వారి నైజం. దుర్మార్గపు చర్యలు చుస్తుంటే నంద్యాల నియోజకవర్గానికి అసహ్యం వేస్తుంది. పదిమందికి సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాం. నీతి నిజాయితీకి ఆ కుటుంబానికి మచ్చ కనబడలేద. అవినీతి అంటే అమడదూరం. నంద్యాలలో అభివృద్ధి 90 శాతం జరిగింది. ప్రజలకు ఏమిచేశారో తెలపాలని పేర్కొన్నారు. తాను అవినీతి అక్రమాలకు పాల్పడాల్సిన అవసరం లేదు. తనకు సొంత వ్యాపారాలున్నాయని అటువంటి పరిస్థితి వస్తే రాజకీయాలకు గుడ్‌బై చెబుతానని బదులిచ్చారు. తెదేపా కళ్లబొల్లి మాటలకు నమ్మెపరిస్థితుల్లో ప్రజలు లేరని గ్రహించాలని ఎమ్మెల్యే తెలిపారు.

**ఆది నుంచి ఆ కుటుంబం నిరుపేదల పట్ల మక్కువ. తాను సంపాదించిన సొమ్ములో 10 శాతం నిరుపేదల సేవకే అనాడు తన తల్లి తాళిబొట్టును తాకట్టుపెట్టి చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించారు. నేడు అంచలంచలుగా ఎదిగి నీతి నిజాయితీతో ఈస్థాయికి వచ్చాడు. ముందుగా దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ఆదర్శంగా నడుస్తు రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. ఆచార్య వ్యవసాయ రంగా డైరెక్టరుగా అడుగులు వేశారు. ప్రజల అశీస్సులతో ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఉద్యోగం చేశారు. అనునిత్యం ప్రజలకు సేవచేయడం ఆయన తపన. ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందారు. మంచికి మారుపేరు, పరోపకారి శిల్పాగా అశేష జనాల్లో తనదైన శైలీలో ముద్ర వేసుకున్నారు. రాజకీయ చతురతుడుగా పేరొపొందారు. ఒకవైపు వ్యాపారం చేసుకుంటూ మరో వైపు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు.**

## అణగారిన హృదయాలకు.. బాసట..!

- అట్టడుగు వర్గాల గొంతుక..బాబూ జగ్జీవన్‌రామ్..
- నేడు డాక్టర్ జగ్జీవన్‌రామ్ 115 జయంతి..



"ధీరోదాత్తత, నిష్కపటం, కరుణ, జాలి, దేశభక్తి, నిశ్చలమైన దైవభక్తి.. ఇలా ఎన్నో ఒక మహనీయునికి ఉండవలసిన సకల సద్గుణాలు మూర్తీభవించి, చరిత్రలో గతిని శాసించిన బహు కొద్దిమందే అటువంటి అరుదైన అగ్రగణ్యులలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఒకరు. దేశ రాజకీయ రంగంలో బాబూజీ అని ఒకర్నే అనేవారు.. ఆయనే బాబూ జగ్జీవన్‌రామ్. భారత రాజకీయ చరిత్ర లో జగ్జీవన్‌రామ్ వంటి పరిపాలనాధక్షుడు, వాక్చాతుర్యం గలవాడు, సూక్ష్మగ్రహి పుట్టలేదని పలువురు ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు".. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోదుడు జగ్జీవన్‌రామ్.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవల్సిన అవసరం ఎంతైన ఉంది.. 2లో

కోసిగి, ప్రభాతవార్త :

## రక్త హీనత నివారణకు సమన్వయం అవసరం

- : గర్భిణీస్త్రీలు రక్త హీనత తో ప్రసవానికి వెళ్లే పరిస్థితి రాకూడదు
- : పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ ఇవ్వాలి
- : ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా.సమీర్ శర్మ వీడియో కాన్ఫరెన్స్





**మహిళలు, శిశువులు,విద్యార్థులకు రక్త హీనత నివారణ అంశంలో మెడికల్ అండ్ హెల్త్ , మహిళా శిశు సంక్షేమ శాఖ , విద్యాశాఖ , సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి పురోగతి సాధిం చాలని ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ (సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు) డాక్టర్ సమీర్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.**

**కర్నూలు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, డిజిటలైజేషన్, డేటా ఇంటిగ్రేషన్ అవుట్‌రీచ్ పోర్టల్ అం శాలపై సంబంధిత జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో డాక్టర్ సమీర్ శర్మ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీ లలో ఐదేళ్ల లోపు శిశువుల ఆరోగ్యం, రక్తహీనత, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ,సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు రక్త హీనత, గర్భవతులకు రక్త హీనత, నివారణ చర్యలపై క్షేత్ర స్థాయిలో అమలు జరుగుతున్న తీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.తొలుత ఆదొని మండలానికి సంబంధించి అంగన్వాడీల్లో ఎంతమంది పిల్లలు రిజిస్టర్ అయ్యారు, ఎంతమందికి బరువు మరియు ఎత్తు పరీక్షలు నిర్వహించారని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఐసీడీఎస్ ఇంఛార్జి పిడి, ఆదొని ఐసీడీఎస్ సిడిపివో లను ప్రశ్నించారు..తన పరిధిలో మొత్తం 226 అంగన్వాడీ సెంటర్లకు గాను 9,777 మంది రిజిస్టర్ అయ్యారని, అందులో 9,633 మందికి బరువు మరియు ఎత్తు పరీక్షలు నిర్వహించామని, ఇందులో 174 మంది వయస్సు కు తగిన బరువు లేరని ఆదొని ఐసీడీఎస్ సిడిపివో వివరించారు. వీరందరికీ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద పౌష్ఠికాహారం ఇస్తున్నారా, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ జరుగుతోందా అని ఆయన ఆరా తీశారు.. 160 మందికి ఇస్తున్నామని, మిగిలిన వారు గైరు హాజరు కావడం వల్ల ఇవ్వడం లేదని సిడిపివో తెలిపారు.. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఇచ్చిన తర్వాత పిల్లలు బరువు పెరుగుతున్నారా, పిల్లలు అనారోగ్యంగా ఉంటే డాక్టర్ కు రెఫర్ చేస్తున్నారా, వైద్య ఆరోగ్య శాఖ ఈ అంశంలో ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు అని ఆయన అధికారులను ప్రశ్నించారు.. జగనన్న గోరుముద్దకి సంబంధించి మిడ్ డే మిల్స్ రికార్డ్ తో పాటు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ రికార్డ్ ను కూడా నిర్వహించాలని డిఈఓ రంగా రెడ్డిని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం చేసే ప్లేట్ లో నే ఈ మాత్రలను పెడితే పిల్లలు తింటారని, ముందే ఇస్తే వాటిని వేసుకోకుండా ఉండే అవకాశం ఉందని ఆయన విద్యా శాఖ అధికారులకు సూచించారు . మహిళలు, శిశువులు, విద్యార్థులకు రక్త హీనత నివారణ అంశంలో జిల్లా స్థాయిలో మెడికల్ అండ్ హెల్త్ , మహిళా శిశు సంక్షేమ శాఖ , విద్యాశాఖ , సంక్షేమ శాఖ అధికారులు, రాష్ట్రీయ బాల స్వాస్త కార్యక్రమం ప్రాజెక్ట్ అధికారి హేమలత కలిసి వారానికి ఒకసారి సమీక్షలు నిర్వహించుకుని సమన్వయంతో పని చేసి రక్త హీనత ను గుర్తించి నివారణ చర్యలు కూడా అమలు చేయాలని సూచించారు... ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో కూడా ఆయా శాఖలకు సంబంధించిన మండల, డివిజన్, గ్రామ స్థాయిలో అధికారులతో సమీక్షలు నిర్వహించాలని, తదనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనే కాకుండా, డ్రాపవుట్ అయి బయట ఉన్న 10 నుండి 19 ఏళ్ల బాలికలు అందరికీ హిమో గ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, రక్త హీనత ఉన్న వారికి తగిన చికిత్స కూడా అందించడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి, కర్నూలు మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదొని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సిపివో అప్పలకొండ, ఆర్డీవోలు,సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్‌లో.. నాగుపాము హల్‌చల్..!

- పరుగులు తీసిన విద్యార్థులు
- కనిపించని హాస్టల్ వార్డెన్
- పామును అదుపులోకి తీసుకున్న.. స్నేక్ క్యాచర్ రాము

**మిడుతూరు, ఏప్రిల్04, ప్రభాతవార్త ;** విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు మొదలైన మొదటి రోజు ఎలా రాశారు అంటూ వివరాలు అడిగి దగ్గరుండి చదివంచాల్సిన సమయంలో హాస్టల్ వార్డెన్ హాస్టల్‌లో లేడు. షరా మామూలే, వారు వాడే పదం మీటింట్ ఉంది, వెళ్లాడని కిందిస్థాయి ఉద్యోగులు జవాబు ఇవ్వడం పరిపాటే. మరి ఇక్కడ పరిస్థితి నాగుపాము హాస్టల్‌లో ప్రవేశించి హల్‌చల్ చేసింది. విద్యార్థు భయంతో దిక్కులకు ఒకరు పరుగులు తీశారు. ఆ సమయంలో హాస్టల్‌లో వార్డెన్ లేడు. ఎవరు పామును అదుపు చేయలేని పరిస్థితి. అందరూ భయపడుతున్నారు. పాము కూడా భయంతో బుసలు కొడుతూ హాస్టల్ ఆవరణలో హల్‌చల్ చేసింది. మండలకేంద్రమైన మిడుతూరులోని ఎస్సీ బాలల హాస్టల్‌లో సోమవారం రాత్రి నాగుపాము ప్రవేశించి హల్‌చల్ చేసింది. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ముఖ్యంగా హాస్టల్ గదులకు సంబంధించిన కిటికీలకు ఎలాంటి రక్షణ సమకూరే జాలరీ రాత్రి సమయంలో కిటికీల ద్వారా విషపురుగులు లోపలికి ప్రవేశించినా గుర్తించే పరిస్థితి ఉన్నతాధికారులు తరచుగా హాస్టల్ తనిఖీలకు వస్తుంటారు పోతుంటారు. కానీ విద్యార్థులకుప్రరరమాదాలు జరగకుండా ఉండే రక్షణ ఏర్పాట్లపై మాత్రం దృష్టి పెట్టరు. సమాచారం అందుకున్న స్నేక్‌క్యాచర్ రాము వెంటనే హాస్టల్‌కు చేరుకుని చాకచక్యంగా పామును అదుపులోకి తీసుకొని సంచిలో వేసుకున్నాడు. ఆ పాములను రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్ర పరిధిలో వదులుతున్నట్లు రాము తెలిపారు. స్థానికంగా వార్డెన్ ఉండడం లేదు. విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపడంలేదని ఇటీవల విద్యార్థి సంఘాలు ఆరోపించినటేల వార్డెన్ తన పద్ధతులను మార్చుకోలేకపోతున్నాడని తెలుస్తోంది. విద్యార్థి దశకు ఎంతో కీలకమైన పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో దగ్గరుండి చదివించి వారి బాధ్యత తీసుకోవాల్సిన వార్డెన్ హాస్టల్‌లో లేకుండా పోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అంటున్నారు. ఈ పది రోజులైనా స్థానికంగా ఉండి విద్యార్థుల పట్ల వార్డెన్ బాద్యతగా మెలగాల్సిన అవసరం ఉంది. లేదంటే విద్యార్థులు చదువుపరంగా నష్టపోయే పరిస్థితి కలుగుతుంది. ఇప్పటికైనా సంబంంఇత అధికారులు స్పందించి హాస్టల్ ఆవరణలోకి విషపురుగులు రాకుండా తమ పరిధిలో ఉండే సౌకర్యాలతో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది.





## అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు : మంత్రి బుగ్గన



**ప్యాపిలి ఏప్రిల్4 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధిపనులను చూసి ప్రతి పక్షాలు ఓర్వలేక పోతున్నారని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణమండపంలో మంగళవారం పొదుపు మహిళలకు వైఎస్ఆర్ అసరా పథకం మూడవ విడత చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 931 పొదుపు గ్రూపులలోని 9196 మంది మహిలలు 486.55కోట్ల రూపాయలను లబ్ధి పొందారని తెలిపారు. ప్యాపిలి మండలంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేసి చూపించడం అంటే మాటలు కాదని చేతలల్లోనే చూపించామని పేర్కొన్నారు. అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక టిడిపి నాయకులు బురద చల్లడం తప్ప ఏమిటికి పనికి రారని ద్వజమెత్తారు. హుసేనాపురం రోడ్డు, గుడిపాడురోడ్డు, కంబగిరి స్వామి రోడ్డు, మునిమడుగు రోడ్డు, కలచట్ల రోడ్డు, డోన్‌లో ఆసుపత్రి, చెరువులకు హంద్రీనీవా నీరు, ప్రతి గ్రామానికి వాటర్ ట్యాంకులు, నిర్మించడం వంటి అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. ప్రజలు ఆశీస్సులు, మహిళల అండదండలతో అభివృద్ధి చేస్తున్నామని, రానున్న ఎన్నికలలో ప్రజాదీవెనలు ఉంటే మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేస్తుంటే ఓర్వలేక పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ప్యాపిలి పట్టణంలోని షాదీఖానాకు మరమ్మత్తులు చేస్తున్నామని, 16కోట్ల రూపాయల నిధులతో రెండు లైన్ల రోడ్డును వేస్తున్నామని తెలిపారు.

**టూరిజం పార్క్‌కు భూమి పూజ:** మండల పరిధిలోని వెంగళాంపల్లె చెరువు వద్ద మూడు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న టూరిజం పార్క్ ఏర్పాటుకు ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడి భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మానసిక ఉల్లాసం కలిగించడం కోసం టూరిజం పార్కును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీరాంరెడ్డి, ఎమ్పిపి గోకుల లక్ష్మి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, శ్రీరాములు, వైకాపా నాయకులు బోరెడ్డి పుల్లారెడ్డి, వైస్ ఎమ్పిపి రాజా రూపారాణి, సర్పంచ్ లక్ష్మిదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, పొదుపు సంఘం అధ్యక్షులు బోరెడ్డి క్రిష్ణవేణి, ఎమ్పిడివో ఫజిల్ రహిమాన్, ఆర్డీవో వెంకటరెడ్డి, ఏఈఈ ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ రవి, ఏపిఎం క్రిష్ణమూర్తి, రవి, గిరి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన హృదయాలకు బాసట..

**తరువాయి..** బాబూ జగజ్జీవన్‌రామ్ చమార్ దంపతులైన శ్రీశోభిరామ్, బసంతీదేవీలకు 8వ సంతానంగా 1908 సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలోని చాంద్వా గ్రామంలో జన్మించారు.. బాబూజీ ఎంత మేధావి అయినప్పటికి కేవలం అస్పృశ్యులుగా చూడబడే కులంలో పుట్టిన కారణంగా చిన్నతనం నుండే అనేక కష్టాలను భరించారు.. సమాజం దళిత జాతుల పట్ల అవలంభించే అంటరాని తనానికి, వారికి జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం జపడానికి దళిత ప్రజలకు సంఘటిత పరుస్తూ ఒక కార్యకర్తగా ఆయన ప్రజా జీవనంలోకి అడుగు పెట్టారు.. రాజకీయమైన అధికారాలు అభించిన నాడే సాంఘీక సమస్యలు కానీ, ఆర్థిక సమస్యలు కాని పరిష్కారం అవుతాయని, దళితులకు రాజకీయ అవకాశాల కొరకు కృషి చేసారు.. 'శ్రేయో రాజ్య స్థాపన జరగాలని ఆనాడే దళితుల జీవితాలు మెరుగు పడుతాయని కలలు కన్నారు..

బాబూజీ విద్యార్థి దశలో ఉన్నప్పుడు స్వరాజ్య స్థాపనకు గాంధీజీ నాయకత్వంలో ఉద్యం ఉధృతంగా కొనసాగుతోంది.. ఈ సమయంలో స్వాతంత్ర్య పోరాటం సంఘటనలను జగజ్జీవన్‌రామ్ జాగ్రత్తగా పరిశీలిస్తూ గాంధీజీ బోధనలతో ప్రభావితులయ్యారు.. విద్యార్థి దశలోనే బాబూ జగజ్జీవన్‌రామ్ వ్రాసిన లేఖలకు గాంధీజీ జవాబులిచ్చేవారు..స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొని జైలు శిక్షలను అనుభవించారు.. అస్పృశ్యతా నివారణ, హరిజనోద్ధరణ ఉద్యమాలతో బాబూజీ ప్రజారంగంలో ప్రవేశించి అంచెలంచెలుగా పైకెదిగి అర్ధ శతాబ్దం పాటు దేశ వ్యవహారాల్లో ప్రధాన పాత్ర వహించారు..దేశ భవిష్యత్తు గురించి స్పష్టమైన ప్రణాళిక బాబూజీకి ఉన్నాయి.. రాజకీయ రంగంలో బాబూజీ అజాత శత్రువు.. ఆయన మాటల మనిషి కాదు.. చేతల మనిషిగా కొనియాడబడ్డారు..పేదలకు, వెనుకబడిన వర్గాలకు దళితుల శ్రేయస్సుకు అనేక చట్టాలను రూపొందించి, ఆయన సారధ్యం వహించిన అనేక శాఖల్లో అమలు చేయించడం జరిగింది.. దళిత జాతులు తమ మానవత్వాన్ని కులం దృష్ట్యా చూడటం మాని, కులాన్ని మానవత్వం దృష్ట్యా పరిశీలించడానికి ప్రారంభించాలని కోరారు..ముఖ్యంగా కులం కేవలం మానసిక స్పృహయైతే, మానసిక చైతన్యమే దళితుల సమస్య కాబట్టి వారి పట్ల వారికుంటే ఆత్మావగాహన లోనూ, ఆలోచనలోనూ మార్పు రావాలసి ఉందని జగజ్జీవన్‌రామ్ తీవ్రంగా ఆలోచించారు..

## చాగంటి ప్రవచనాలకు హాజరైన వేలాది మంది..

**తరువాయి..** సహదేవుడు, డా.మధుసూదన్‌రావులతో పాటు అపద్బాందవ సేవా సొసైటి, నందా ్యల నవనిర్మాణ సమితి, నంద్యాల లయన్స్‌క్లబ్ తదితర అధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీముద్రా మాయణ వైభోవం అధ్యాత్మిక కార్యక్రమం మొదలైనప్పటి నుంచి అహ్లాదకరంగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ధర్మబద్ధమైన జీవన విధానం దైవికంతో బలమైన సంబంధాన్ని పెంపొందించుకోవడం లాంటి అంశాలకు సంబంధించి బోధనలతో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు లక్షలాది భక్తుల హృదయాల్లో నిలిచారు. అత్యంత స్ఫూర్తిదాయకంగా జ్ఞానోదయం కలిగించేవిగా అలోచింపచేసేవిధంగా వారి ప్రసంగాలు స్పష్టత, సరళత కలిగి వుండి ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. ఉగాది పండుగ రోజు వేలాది మంది మొదలపెట్టిన శ్రీరామ జయరామ జయ జయ రామ అనేమంత్రాన్ని 13 రోజుల పాటు ప్రతిరోజు 13 బీజ అక్షరాలను 108 సార్లు రోజు జపిస్తు రాసిన పుస్తకాలను ఈ ప్రవచన కార్యక్రమంలో వాలంటీర్లకు అంద జేశారు. చరిత్రలో సువర్ణ అవకాశంగా నంద్యాల ఇండియా బుక్ అఫ్‌ది రికార్డులో ఓంకారనాద స్వరంతో ఎంపికయినట్లు డా.వసుధారాణి పేర్కొన్నారు. అధా ్యత్మిక ప్రసంగాన్ని విని తన్మయం చెందేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేలాది మంది తరలిరావడం విశేషం. ధర్మం, సత్యం ఒక సాదంగా ఉండే విధంగా నంద్యాల చుట్టుపక్కల ఉన్న నవనందుల గురించి కోటేశ్వర్‌రావు చెప్పిన విశేషాలు అందరిని ఆకట్టుకున్నాయి. నిరా ్వహకులు మారం శేషయ్య, గోళ్ల సుదర్శనం, పాలూరు సుబ్బారావు, మోహన్, కొశెట్టి కృష్ణమూర్తి, ప్రొగ్రామ్ మీడియా ఇంచార్జీ చింతలపల్లె వాసుతో పాటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం

**మద్దికెర,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ నాగేష్,శ్రీలక్ష్మిల ఆద్వర్యంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వైద్యాధికారి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించాలని,వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకు వేయాలని,ఏ గర్భిణి జన్మనిస్తూ మరియు ఏ శిశువు జన్మిస్తూ మరణించరాదని తెలిపారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కలిగించాలని అన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిర్వహించాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విజయవంతంగా చేయాలని ప్రతి మొదటి మరియు మూడవ శుక్రవారం గ్రామీణ పారిశుధ్యం పోషణ కమిటీ సమావేశాలు నిర్వహించి,ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. గ్రామాల్లో వడదెబ్బ నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఓఆర్ఎస్‌ను అందుబాటులో ఉంచాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ భాష,పబ్లిక్ హెల్త్ నర్స్ సరస్వతమ్మ,హెల్త్ సూపర్‌వైజర్లు కృష్ణమ్మ,సూర్యనారాయణ,ఆరోగ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమార స్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్04,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహి ంచబడింది. ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి,ఈఓ లవన్న లు పాల్గొన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్య అష్టోత్త రము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని చెబుతున్నాయి.

## న్యాయవాదులపై హత్యలు,దాడులు దారుణం

**పత్తికొండ,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** న్యాయవాదులపై హత్యలు,దాడులు చేయడం దారుణమని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ కృష్ణయ్య,న్యాయవాదులు ఎల్లరెడ్డి,సురేంద్రకుమార్‌లు అన్నారు. మంగళవారం ఢిల్లీలో న్యాయవాది దారుణ హత్య,రాజమండ్రిలో మరో న్యాయవాదిపై పోలీసులు అక్రమ కేసు బనాయించడాన్ని నిరసిస్తూ పత్తికండ న్యాయవాదుల సంఘం ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల పట్ల దాడులు అరికట్టేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు కేసుల్లో దుండగులను తక్షణమే అరెస్టు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో న్యాయవాదుల సంఘాల ఆద్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్,జూనియర్ న్యాయవాదులు ఎ సత్యనారాయణ,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగస్వామి,వైస్ ప్రెసిడెంట్ దామోదర ఆచారి,ట్రెజరర్ మహేష్,జాయింట్ సెక్రటరీ రవికుమార్, న్యాయ వాదులు నాగభూషణరెడ్డి,పి బదిరి నారాయణ,చంద్రశేఖర్ నాయుడు, నరసింహయ్య, మల్లికార్జున, రమేష్ బాబు,బాల భాష,మధుబాబు, అశోక్‌కుమార్, నెట్టేకల్,ప్రసాద్,రవి, ప్రకాష్, తదితరులున్నారు.

## ప్రమాదంలో .. ప్రజాస్వామ్యం..!

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఎందరో మహనుభావులు ప్రాణాలు అర్పించి సాధించిన ప్రజాస్వామ్య ప్రభుత్వం నేడు ప్రమాదంలో పడిందని దేశ ప్రజానీకాన్ని రక్షించుకునేందుకు ఈనెల 14న అంబేద్కర్ జయంతిని పురష్కరించుకొని మే 15 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్రలు కొనసాగిస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, రామాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని వివేకానంద అడిటోరియంలో కమ్యూనిస్టు పార్టీ జనరల్‌బాడీ సమావేశం జిల్లా కార్యదర్శి సుంకయ్య అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దిన్‌లు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ నరేంద్రమోదీ 2008 ఎన్నికల్లో విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లడబ్బును దేశానికి తీసుకువస్తానని, నిరుద్యోగులకు 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతన్నలను అదుకునేందుకు ప్రత్యేక చట్టం తెస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. ప్రస్తుత ప్రధాన మంత్రి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌రంగం చేయడం, ఈడి, సిబిఐ వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్షపార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీపై పార్లమెంటు సభ్యత్వం రద్దుచేయడం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని చెప్పడానికి ఇది నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఎన్నికల ముందు ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పి మాటతప్పారన్నారు. రోజు రోజుకు పెరిగిపోతున్న వంటగ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని విమర్శించారు. మతోన్మాద శక్తులను తిప్పికొట్టెందుకు ప్రతికార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచా ్చరు. సమావేశంలో భాస్కర్, రఘురామమూర్తి, ధనుంజయ, సురేష్, సుగుణమ్మ, లక్ష్మీదేవి, హరినాథ్, కులశేఖర్, భార్గవ్, ప్రభాకర్‌తోపాటు పలువురు ప్రసంగించారు.

## నేడు 34వ ఆరాధన మహోత్సవాలు

**ఆదోని రూరల్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కపటి,నాగలాపురం గ్రామాల్లో వెలసిన శ్రీ సద్గురు నరసవధూత స్వామి వారి 34వ ఆరాధన మహోత్సవాలు స్వస్తి శ్రీ శోభకృత నామ సంవత్సర చైత్రమాస శుక్ర చతుర్దశి బుధవారం ఆరాధన జరుగును. కావున భక్తులు పాల్గొని తాత కృపకు పాత్రులు కావాలని ఆయా గ్రామాల పెద్దలు తెలిపారు. బుధవారం హంపయ్య పౌర్ణమి చతుర్థశి రాత్రి 9గంటలకు వినాయక పూజ,గురుపూజ ఆరాధన కళశ పూజ ఘనంగా నిర్వహిస్తున్నట్లు శిష్యుల బృందం తెలియజేశారు. గురువారం 6గంటలకు గురుపూజ తీర్థప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం జరుగునని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొనాలని గ్రామస్తులు కోరారు.

## ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల అకస్మిక తనిఖీ

**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఆర్ వెంకటరమణ నారాయణపురం ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో జరిగిన ఆశా డే కార్యక్రమంలో భాగంగా ఆశాలు, మాతా శిశుసంరక్షణ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఏ ఒక్క మాతా శిశు మరణం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హెచ్ఎంఐఎస్ పోర్టల్, సిఎస్ఎస్ఎం పోర్టల్‌లో రిపోర్టు నమోదులో ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదని సిడి, ఎన్‌సిడి సర్వే అనేమియా యుక్త్ భారత్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆర్‌బిఎస్‌కె, ఆర్‌కెఎస్‌కె కార్యక్రమాన్ని అమలు పరచాలని, వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆశాలు, ఆరోగ్యకార్యకర్తలు, సూపర్‌వైజర్, సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్

**బనగానపల్లె,ఏప్రిల్4,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె,తమ్మడపల్లె,కొత్తపేట మరియు పాతపాడు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం పై సమీక్షా సమావేశాన్ని మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు,వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గ్రామ సచివాలయ కన్వీనర్లు,గృహసారథుల పాత్ర కీలకమని ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని కాటసాని ఓబుళరెడ్డి సూచించారు.అదే విధంగా రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వలంటీర్లు,కన్వీనర్లు,వైసీపీ నాయకులు అందరు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్లీ అత్యధిక మెజార్టీతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అలాగే ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రామేశ్వరరెడ్డి,బెదదల శివశంకర్‌రెడ్డి,సత్యంరెడ్డి,సాధనగిరి నాగార్జు నరెడ్డి, సుంకరి సుధాకర్,శ్రీరామ శివారెడ్డి,ఎస్.గోపాల్,చిన్నస్వామి,రంగస్వామి,దొర్నిపాటి వెంకటేశ్వర్లు,బెదదల శ్రీనివాసరెడ్డి,కోటం సుబ్బారెడ్డి,సుదర్శన్‌రెడ్డి,అంబటి రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిని తొలగించే అర్హత అధ్యక్షుడికి లేదు

**కర్నూలు క్రైమ్,ఏప్రిల్,04,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఐఎన్‌టియుసి కర్నూలు జిల్లా కార్యదర్శిని తొలగించే అర్హత జిల్లా అధ్యక్షుడికి లేదని జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.ఆయన యాట్లాడుతూ ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బతకాన్న జిల్లా ప్రధాన కార్యదర్శి తొలగించినట్లు కొన్ని పత్రికలలో వార్త రావడం జరిగింది ఇటువంటి చర్య అధ్యక్షుడు బతకన్న చేయడం సబబు కాదని ఆయన హెచ్చరించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి తొలగించే అధికారం రాష్ట్ర అధ్యక్షులకు మరియు రాష్ట్ర కమిటీకి మాత్రమే ఉందని అన్నారు.చెప్పుడు మాటలు విని బతకన్న ఇటువంటి తప్పు స్టేట్మెంట్ ఇవ్వడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు.జిల్లా ఐఎన్టీయూసి కార్యక్రమాలకు తూచ తప్పకుండా చురుగ్గా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.నిరంతరం కార్మికుల కోసం పోరాడుతూ కార్మికుల చైతన్య పరుస్తూ కార్మికులకు మంచి పనులు చేస్తున్నటువంటి సంస్థను బతుకన్న ఇలాంటి వారు తప్పుడు నిర్ణయాలతో కార్మికులకు మంచి పనులు చేస్తున్నటువంటి సంస్థను తప్పుడు నిర్ణయాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు.ఈ విషయాలపై జాతీయ నాయకులు మరియు రాష్ట్ర నాయకత్వం నాపై ఎటువంటి చర్యలు తీసుకున్న దానికి నేను కట్టుబడి ఉంటానని ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న తెలిపారు.

## మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**



**పాణ్యం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ప్రతి పేద మహిళను లక్షాధికారి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పొదుపు భవనంలో పొదుపు మహిళలకు అసరా చెక్కులు పంపిణి చేశారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా ఎంతో కష్టమైనప్పటికి సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతోకృషి చేస్తున్నారన్నారు. పొదుపు గ్రూపుల్లో వున్న ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సున్నావడ్డీకి రుణాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. వారి పిల్లల అభివృద్ధికి స్కాలర్ షిప్‌లు అందజేయడం కూడ జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి చూసి ఓటువేయాలన్నారు. మండలంలోని మొత్తం 749 గ్రూపులకు రూ. 4,07 కోట్ల చెక్కులను పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఉశేన్‌బీ, జడ్పీటిసి సరళమ్మ, సర్పంచ్ పల్లవి, ఏపీఎం, ప్రభుత్వ అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గృహసారథులు,కన్వినర్లు అంకితభావంతో పనిచేయాలి

**– సచివాలయ మండల కన్వినర్ హనుమంతు**

**తుగ్గలి,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చడమే లక్ష్యంగా అంకితభావంతో గృహ సారథులు,సచివాలయ కన్వినర్లు పని చేయాలని సచివాలయ మండల కన్వినర్ హనుమంతు, సర్పంచ్ గౌరవ సలహాదారుడు రవిలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామంలో సచివాలయ మండల కన్వినర్ స్వగృహం నందు గృహసారథులు,కన్వినర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి వివక్షత లేకుండ పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నారన్నారు. అన్ని పార్టీల వారికి పథకాల ద్వారా లబ్ది చేకూరుతుందని వారు వివరించారు. గృహ సారథులు,కన్వినర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలన వివరించాలన్నారు. అందరు కలిసి పార్టీ విజయం కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి అఖండ విజయం సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గృహసారథులు,సచివాలయ కన్వినర్లు,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## "కేంద్ర ప్రభుత్వం వెంటనే వర్గీ కరణ చేపట్టాలి -ఎమ్మార్పీస్"

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని ఎపి ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు క్రిష్ణయ్యమాదిగ పెర్కొన్నారు. మంగళవారం ఎప్పి ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు దండువీరయ్య ఆదేశాలమేరకు స్థానిక నాయకులు క్రిష్ణయ్య, బాలు, నరసింహుడు, బాల ఓబులేషు, మాధవ తదితరులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ధోనీ ఆల్‌ఫ్రేడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత తీసుకొని ఎస్సీ వర్గీకరణ కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకవెళ్లాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు అన్ని కమిటీలు అనుకూలంగా నివేదికలు ఇచ్చినా, ప్రభుత్వాలు కాలయాపన చేయడం తగదని మండల కమిటీ అధ్యక్షులు క్రిష్ణయ్య మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**ఆదోని రూరల్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నారాయణపురంగ్రామంలో గూళ్యం గ్రామం నుంచి వచ్చి నారాయణపురం గ్రామంలో నివాసముంటున్న గూళ్యం శివయ్యకు సంబంధించిన గడ్డివాము గత శనివారం కాలిపోవడం జరిగింది. ఆయనకు గ్రామంలో ఒక్క సెంటు భూమి కూడ లేదు ఆయనది ఆదోని నియోజకవర్గం కాకపోయినా ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి మానవతా దృక్పథంతో రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ ఆర్థిక సహాయం సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లమ్మ గారి పురుషోత్తంరెడ్డి,గ్రామపెద్దలు లింగారెడ్డి,వైసిపి నాయకులు పంపాపతి,భాస్కర్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్ పంపిణీ - బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్,ఏప్రిల్4,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి మంగళవారం క్రీడాకారులకు వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ మండలంలోని మీరాపురం గ్రామానికి చెందిన కొంత మంది క్రీడాకారులు వేసవి కాలంలో ఎంతో ఉత్సాహంగా ఆటలు ఆడుకోవాలనే నేపథ్యంలో వారు వాల్‌బాల్,నెట్ కావాలని తమను కోరడం జరిగిందన్నారు.ఇందులో భాగంగానే ఈ వాలీబాల్ కిట్‌ను వారికి అందజేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని క్రీడాకారులు అన్ని రంగాల్లో విజయం సాధించి తమ తల్లిదండ్రులకు,దేశానికి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం క్రీడాకారులు మాట్లాడుతూ వాలీబాల్ కిట్ కావాలని మేం బీసీ ఇందిరారెడ్డిని కోరడంతో వెంటనే స్పందించి మాకు అందించడం జరిగిందని ఇందుకు బీసీ ఇందిరారెడ్డి గారికి తాము కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మీరాపురం గ్రామ క్రీడాకారులు,యువకులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

**అవుకు,ఏప్రిల్4,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని సింగనపల్లి-సంగపట్నం వెళ్లే దారిలో మంగళవారం తృటిలో ప్రమాదం తప్పింది.వివరాల్లోకి వెళితే బొలెరో వాహనం సంగపట్నం వెలుతుండగా టైర్ పేలడంతో అదుపుతప్పి వాహనం పక్కనే ఉన్నా కరెంట్ పోల్‌ను తగిలి తిరిగి పడింది.దీంతో వాహనంలోని ప్రయాణికులు బయటకు వచ్చేశారు.కాసేపటి తరువాత వాహనంలో పొగలు వచ్చి వాహనం మొత్తం మంటలు చెలరేగి వాహనం కాలిపోయింది.ఈ వాహనంలోని ప్రయాణికులకు తృటిలో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలియజేశారు.

## నిత్యము పేద వారికి అండగా నిలుస్తా-డాక్టరురామిరెడ్డి



**కోవెలకుంట్ల,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** తనకు పేదలంటే ఎంతో ప్రాణమని నిత్యము వారి కోసం తపిస్తు వారివెంటనే నడుస్తానని వైసిపి సీనియర్ నాయకుడు ఉమ్మడి కర్నూలు జిల్లా డాక్టర్ల సంఘం అద్యక్షులు డాక్టరు రామిరెడ్డి అన్నారు.పట్టణంలో ఏ పేద యువతి వివాహము జరిగినఅ వారు అర్థిస్తే తప్పక చీర సారే కోసం రూ 5000అందించడమే కాకుండా ఎంతో మంది పేద విద్యార్థులకు అండగటా నిలచిన డాక్టరు రామిరెడ్డి అనాదబాలికలకు మంగలవారము రాత్రి దుస్తులు పంపిణీ చేశారు.పట్టణంలోని హరిబాలట్రస్టు అధ్వర్యంలో నడుస్తున్న అనాదబాలబాలికలకు అయన దుస్తులు పంపిణీ చేశారు ఈసందర్భముగా అయన మాట్లాడుతూ తన దగ్గరకు వచ్చి పేదరికముతో బాదపడుతున్నామంటు తప్పక సహాయం చేస్తున్నానని చెప్పారు. ముఖ్యంగా పేద యువతుల వివాహాలకు చీర సారే కోసం రూ 5000అందించడమే కాకుండా ఇటీవల పట్టణంలోని అందమైన పార్కును కూడా నిర్మించడము జరిగిందని చెప్పారు.అలాగే విద్య వైద్యము కోసం ఎవరి వచ్చి అడిగిన కాదనలేదని చెప్పారు.అందులో బాగంగా మంగలవారము ఈ అనాద పిల్లలకు దుస్తులు అందించానని చెప్పారు.

## జగనన్నపాలనకు ఇక అంతిమఘడియలు

**వెలుగోడు,ఏప్రిల్4,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగనన్నపాలనకు అంతిమఘడియలు మొదలు అయ్యాయని మాజిఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి అన్నారు.వెలుగోడు పట్టణంలోని తెలుగుపేట,గుర్రంపేట,మండలవీధిలో తెదేపా నాయకులు మంగళవారం ఇదేంఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మాజిఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి వైకాపా అవినీతి పాలనపై తెదేపాఅధిష్టానం అందించిన కరపత్రాలను ప్రజలకు అందచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సామ్యాన్యుడు జీవించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.వైకాపా అవినీతి పాలనలో అర్హులైన సంక్షేమ పథకాలు అందడంలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు కల్పించలేదన్నారు.గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు రాష్ట్రప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు.రాష్ట్రంలో ప్రజానమస్యలుపరిష్కంచడంలో జగనన్న సర్కారు ఘోరంగా విఫలంచెందిందని ఎద్దేవా చేశారు.కార్యక్రమంలో తెదేపా నాయకులు అన్నారపుశేషిరెడ్డి, మాజిసర్పంచ్ అబ్దుల్ కలాం, మాజి ఎంపిపిఎల్లాల కృష్ణుడు,మోమిన్‌రసూల్,డా॥జాకీర్‌వుశేన్, ఈదయత్ అలిఖాన్,ఖలీల్‌సయ్యద్, శీలంరమణ,రమణారెడ్డి,విజయమోహన్‌రెడ్డి,రఘుస్వామిరెడ్డి,భూపాల్‌చౌదరి,మజిద్‌ఖాన్ తదితరులుపాల్గొన్నారు.

## ప్రసాద్ కృషి ప్రశంసనీయం..

**పత్తికొండ,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** పట్టణంలోని శాంతి టాలెంట్ స్కూల్‌లో బాబుజగ్జీవన్‌రామ్ జయంతిని ఒకరోజు ముందుగానే ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త,భారత ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల పరిషత్ అధ్యక్షులు నారాయణదాస్,అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ,మైత్రి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రామమోహన్,డాక్టర్ లక్ష్మణ స్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగేటి ప్రసాద్‌ను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ట్రస్టు చైర్మన్ రామమోహన్,శాంతి టాలెంట్ స్కూల్ హెచ్ఎం విజయలక్ష్మిలు సంయుక్తంగా ఆయనకు బంగారు ఉంగరాన్ని బహుమతిగా ఇస్తూ ప్రశంసించారు. ఈ సందర్భంగా నారాయణదాస్ మాట్లాడుతూ ప్రసాద్ కరోనా కష్టకాలంలో పేద పిల్లలకు చదువు చెపి ్ప అనేకమంది విద్యార్థులకు గురుకుల పాఠశాలలో సీట్లు సంపాదించారని,ప్రవేశ పరీక్షలో ఎంపికయ్యే విధంగా కృషి చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విజయ,భారతి,రేష్మ,నాగరాజు, హమీద్,రహంతుల్లా, రంగనాయకులు, నబీ తదితరులున్నారు.

## దేవరలో పాల్గొన్న కెఈ శ్యాంబాబు

**మద్దికెర,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలోని టిడిపి నాయకుడు రంగప్ప చేసిన సుంకులమ్మ దేవర మహోత్సవానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు భక్తిభావంతో మెలగాలని దైవచింతన వీడకూడదని సూచించారు. అంతకుముందు కెఈ శ్యాంబాబుకు పూలమాలతో నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ధనుంజయుడు,మాజీ కోఆప్షన్ మెంబర్ ఇమామ్‌సాహెబ్,పెద్ద వీరన్న,మాజీ ఎంపిటిసి శివశంకర్,మద్దికెర మండల ఐటిడిపి కన్వినర్ హుస్సేన్ పీరా,రైతుసంఘం అధ్యక్షుడు పెసరబండ శ్రీనివాసులు,కృష్ణయ్య,ఐ రాముడు, దస్తగిరి,నీలకంఠ,నర్రా సుధాకర్,రామాంజనేయులు తదితరులున్నారు.

## జర్నలిస్టులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

**పత్తికొండ,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వకుండ రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఏపిడబ్ల్యుజెఎఫ్ తాలుక కార్యదర్శి రాముడు,ఉపాధ్యక్షుడు రవిచంద్రలు మండిపడ్డారు. మంగళవారం ఏపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వాలన్నారు. జర్నలిస్టులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదని రాబోయే రోజుల్లో జర్నలిస్టులు ప్రజలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

## జిల్లానుమాదక ద్రువ్య రహిత జిల్లాగా మార్చాలి



**కర్నూలు క్రైమ్,ఏప్రిల్,04,ప్రభాతవార్త:**

కర్నూలు జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ లో మిని కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నివారణ మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర్ రావు మాట్లాడుతూ పాఠశాలలు మరియు కళాశాలల్లో డీఈవో మరియు వైద్య ఆరోగ్య శాఖ వారు మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు తద్వారా కుటుంబ వ్యవస్థ దుర్బలం కావడం వంటి అంశాలను తెలియజేస్తూ మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడం డ్రగ్ ఇన్స్పెక్టర్ జిల్లాలో ప్రతి మెడికల్ షాప్ నందు మరియు ఇతర దుకాణాలలో మాదక ద్రవ్యాలు నిషిద్ధమైన మందులు మరియు ప్రాంతాలలో అమ్మకాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీసు వారు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా గురించి నిఘా ఉంచి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు.వ్యవసాయ శాఖ మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు జిల్లాలో గంజాయి ఇతర మత్తు పదార్థాల పంటల అక్రమ సాగుబడిని నివారించి అలాంటి రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా జీవన ఉపాది కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో అక్కడక్కడ గంజాయి పంటను పండించి అక్రమ సంపాదనకు ఆలోచించేవారికి కౌన్సిలింగ్ ఇచ్చి ప్రభుత్వ పథకాల ద్వారా జీవన ఉపాది వైపు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంఈండ్ హెచ్ ఓ డ్రగ్ ఇన్స్పెక్టర్ డిఈఓ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎంఈఓను సస్పెండ్ చేయాలి

**పత్తికొండ,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో ప్రైవేటు స్కూళ్లపై చూపుతున్న ప్రేమను ప్రభుత్వ పాఠశాలలపైన చూపని ఎంఈఓను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ఎంఈఓ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలల నిర్వాహకుల వద్ద మామూళ్లు తీసుకుంటూ పరీక్ష కేంద్రాల్లో వాళ్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటే ఎంఈఓ చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న ఎంఈఓను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## శ్రీ బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్04,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం,గందోధకం,పుష్పోదకం,శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలు

**బేతంచెర్ల,ఏప్రిల్4,ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలను మంగళవారం ఒక ప్రైవేట్ భవనంలో ఆమె అభిమానులు ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం స్థానిక ప్రైవేట్ వైద్యశాలలో రోగులకు పండ్లు,బ్రెడ్లను పంపిణీ చేశారు.ఆయా కార్యక్రమాలలో తిమ్మారెడ్డి,పుట్టపాశం వెంకటేశ్వర్లు,సుభాన్, భూపాల్, విజయ్,సుమంత్,మనోహర్,శేఖర్,గోపాల్,అధిక సంఖ్యలో ఆమె అభిమానులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదానికిగురైన పశువులకై వైద్యం

**పగిడ్యాల, ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** పగిడ్యాల తెలుగువీధిలో శేఖర్ అనే రైతు కు సంబంధించిన మూడు ఎద్దులు, ఒక అవు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురికావడం జరిగిందనీ ప్రాతకోట పశువైద్యాధికారి డాక్టర్ సుమన్ మంగళవారం తెలిపారు. 1962వైయస్సార్ పశుసంచార వాహనముకు కాల్‌చేసిన వెంటనే సత్వరమే పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో చికిత్స అందజేయడం జరిగిందన్నారు. సరైన సమయంలో వైద్యం అందటవలన ప్రాణనష్టం నివారించగలిగామన్నారు. మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి అధ్వర్యంలో ఐదు రోజులకు సరిపడే మందులను పశుసంవర్ధక శాఖ ద్వారా ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రమాదానికి సంబంధించి నివేదికలను పై అధికారులకు అందజేశామనీ పశువైద్యాధికారి డాక్టర్ సుమన్ తెలిపారు.

## రక్తహీనత నివారణపై పటిష్ట చర్యలు

### చీఫ్ ఎగ్జిక్యూటివ్ టు సిఎం డాక్టరు సమీర్ శర్మ

**కర్నూలు, ఏప్రిల్ 4, ప్రభా తవార్త :** రక్తహీనత నివారణకై పటిష్ట చర్యలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించడంతో పాటు ఎదుగుదల లోపం కూడిన విద్యార్థుల మీద ప్రత్యేక దృష్టి సారించాలని చీఫ్ ఎగ్జిక్యూటివ్ టు సిఎం డాక్టరు సమీర్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలోని గ్రామ సచివాలయం-1, గ్రామ సచివాలయం-2లను జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వర రావుతో కలిసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టరు సమీర్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ టు సిఎం డాక్టరు సమీర్ శర్మ సచివాలయంలోని అంగన్వాడీ సిబ్బంది చిన్నారులకు మధ్యాహ్న భోజనం అందించారా లేదా అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రక్తహీనత కలిగిన వారికి ఐరన్ సప్లిమెంట్స్ ఇస్తున్నారా లేదా అని అడిగారు. గర్భవతి స్త్రీలకు వారికి అందించే భోజనాన్ని వారు తినేలా చూడడంతో పాటు ఫ్యామిలీ ఫిజిషియన్ విధానంలో భాగంగా వారి ఇంటి ఇంటికి వెళ్లి పరీక్షించాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని ఎంత మంది ఉన్నారు ? వారిలో ఎంత మంది రక్తహీనతతో ఉన్నారని, అదే విధంగా పాలిచ్చే తల్లులు ఎంత మంది ఉన్నారని వారి వివరాలను సంబంధిత పోర్టల్ నందు అప్లోడ్ చేస్తున్నారా లేదా అడిగి సదరు వివరాలను పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్త, ఎఎన్ఎం చిన్నారుల రక్తహీనత నివారణకు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి మంగళవారం ఎఎన్ఎం, అంగన్వాడీ టీచర్, డాక్టర్ రక్తహీనతతో ఉన్న చిన్నారులపై సమీక్ష నిర్వహించుకున్న నివేదికలను జిల్లా కలెక్టర్ తెప్పించుకొని పరిశీలించడంతోపాటు గురువారం చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ నందు సదరు నివేదికలను ప్రస్తవించాలని జిల్లా కలెక్టర్ కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టరు సమీర్ శర్మ సూచించారు. అదే విధంగా సచివాలయ పరిధిలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయని పాఠశాలలో ఉన్న పదవ తరగతి విద్యార్థులకు ఎంత మంది ఉత్తీర్ణత సాధించారని ఎడ్యుకేషన్ అసిస్టెంటును అడుగగా మొత్తం వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. పదవ తరగతి అనంతరం వారు ఏ విద్యను అభ్యసిస్తున్నారని పర్యవేక్షించడంతో పాటు ఉత్తీర్ణత కానీ విద్యార్థులు కూడా ఎం చేస్తున్నారో తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టరు సమీర్ శర్మ సూచించారు. జిల్లాలోని ప్రతి సచివాలయంలో ప్రభుత్వ, రెవెన్యూ తదితర భూములను సూచిస్తూ ఏర్పాటు చేసిన పటాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టరు సమీర్ శర్మకు వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, సిపిఓ అప్పలకొండ, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎల్డిఓ బాలకృష్ణ, కర్నూలు తాసిల్దార్ శివరాముడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలమర్రిలో గుండెపోటుతో సోడా భాస్కర్ మృతి



**పగిడ్యాల, ఏప్రిల్ 4,ప్రభా తవార్త :** పగిడ్యాల మండల పరిధిలోని పాలమర్రి గ్రామానికి చెందిన సోడా భాస్కర్ (52) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. సోమవారం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో నిరసానికి గురయ్యారు. మంగళవారం అస్వస్థతకు గురైన భాస్కర్‌ను నందికొట్కూరు ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఎస్సీ కాలనీలో భాస్కర్ మృతి చెందడంతో విషాదచాయలు అలుముకున్నాయి. గతంలో భాస్కర్ గుండెపోటుకు గురికావడం జరిగిందనీ స్థానికులు తెలిపారు. కూల్‌డ్రింగ్ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్న భాస్కర్ గుండె పోటుతో మృతి చెందడంతో పలువురు స్థానికులు విచారం వ్యక్తం చేశారు. భాస ్కర్‌కు భార్య భాగ్యమ్మ కుమారుడు ఉన్నారని స్థానికులు తెలిపారు.

## శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న టూరిజం ఎం.డి



**మంత్రాలయం,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రసస్వామి దర్శనార్థమై ఏపి టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ సత్యప్రసాద్ కిల్కి మంగళవారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొనిప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి వెమెంటో, ఫల, వృష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.ప్రదీప్‌రెడ్డి ప్రారంభించారు.వీరివెంట తహశిల్దార్ దేవ చంద్రశేఖర్,విఆర్ఓలు భీమన్నగౌడ్,భీమన్న తదితరులు ఉన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ధ్యేయం



**బేతంచెర్ల,ఏప్రిల్4,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళ ఆర్థిక సాధికారతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేస్తూ పొదుపు మహిళలకు దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.25,571కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు.మంగళవారం నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డితో కలిసి ఆర్థిక మంత్రి డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్‌ను ఆయన ప్రారంభించారు.అనంతరం షిరిడిసాయిబాబా కల్యాణ మండపం నందు జరిగిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రలో 2019 ఏప్రిల్ నాటికి పొదుపు సంఘాల మహిళలకు రూ.25,571 కోట్ల రుణాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీనితోపాటు అందుకైనా వడ్డీ కూడా ప్రభుత్వమే చెల్లించిందన్నారు.ఇందులో భాగంగా గత రెండు విడతలుగా బేతంచెర్ల మండలానికి రూ.8,30,76,431కోట్ల చొప్పున చెల్లించడం జరిగిందన్నారు.నేడు మూడవ విడతగా 1352 పొదుపు సంఘాలకు 13,186మంది సభ్యులకు రూ.8,30,76,431కోట్లను జమ చేయడం జరుగుతుందన్నారు.ఇలా ఇచ్చిన ప్రతి హామీని 98శాతం నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. డోన్ నియోజకవర్గంలో 2014-19ఎన్నికల్లో మీరు ఆశీర్వదించడంతో ఎమ్మెల్యేగా గెలుపొంది ఎన్నడు లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధిని చేసుకోవడం జరిగిందన్నారు.ఆ మొదటి విడతగా బేతంచెర్ల మండలానికి జూన్-జులై నెలల్లో గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా తాగునీటిని అందిండం తథ్యమన్నారు.రెండో విడతగా డోన్,మూడవ విడతగా ప్యాపిలి మండలాలకు అందిస్తామని ఆయన అన్నారు. అనంతరం ఆర్థిక మంత్రి బుగ్గన,ఎంపి పోచాతో కలిసి మెగా చెక్కును పంపిణీ చేయడం జరిగింది.ముందుగా పొదుపు మహిళలు ఆసరా ద్వారా జరిగిన రుణమాఫీని హర్షిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఆర్థిక మంత్రి బుగ్గన,ఎంపి పోచాలను దుశ్శాలువలతో సన్మానించారు.ఆయా కార్యక్రమాలలో నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ఆర్డీవో వెంకట్రామిరెడ్డి,డీఆర్‌డీఏ పీడీలు శ్రీధర్‌రెడ్డి,వెంకటసుబ్బయ్య,మెప్మా పీడీ శివలీలా,ఏపీఎం లింగమయ్య గౌడ్,మండల ఉపాధ్యక్షుడు రంగస్వామి,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి,మెపామ్మ,వెలుగు సిబ్బంది,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,వైఎస్సార్‌సీపీ నాయకులు,కన్వీనర్లు, అధిక సంఖ్యలో పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# రీసైక్లింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : డా.సమీర్ శర్మ

**బయో మెడికల్ వేస్ట్ కలెక్షన్, డిస్పోజల్ ను కూడా పర్యవేక్షించాలి**
**పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో డా.సమీర్ శర్మ సమీక్ష**



**కర్నూలు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, మున్సిపల్ కమిషనర్ లను డా.సమీర్ శర్మ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోకి ఎంత సామర్థ్యంలో ప్లాస్టిక్ వస్తువులు వస్తున్నాయి, ఎంత రీ సైక్లింగ్ జరుగు తోంది అన్న అంశంపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.. నగరంలో ఉన్న రీ సైక్లింగ్ ప్రాసెసింగ్ యూనిట్ కు ప్లాస్టిక్ వ్యర్థాలు పూర్తి స్థాయిలో పంపే విధంగా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు సూచించారు.. వ్యాపార ధోరణితో వ్యవహరించి శబ్ద కాలుష్యాన్ని కలిగించే సంస్థల నుండి నివాసాల్లో ని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు..నిర్దేశిత ప్రాంతాలలో నాయిస్ చెకింగ్ మొబైల్ స్టేషన్ లను ఏర్పాటు చేసేలా చూడాలని పేర్కొన్నారు. ఇన్స్పెక్షన్ కి సంబంధించిన నివేదికలను కూడా సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేసేలా చూడాలని అన్నారు. బయ్ బ్యాక్ బ్యాటరీ లకు సంబంధించిన అంశం మీద ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. బయో మెడికల్ వేస్ట్ కలెక్షన్,డిస్పోజల్ కు సంబంధించి గ్యాప్స్ లేకుండా 100 శాతం డిస్పోజ్ అయ్యేలా చర్యలతో పాటు మానిటర్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి, కర్నూలు మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదొని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ ముని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి కరివీరభద్రస్వామి మహోత్సవాలు





**కల్లుదేవకుంట(మంత్రాలయం),ఏప్రిల్4,ప్రభాతవార్త:**మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో వెలసిన శ్రీ కరరివీరభద్రస్వామి రథోత ్సవ మహోత ్సవాలు నేటినుండి ఘనంగా ప్రార ంభం కానున్నాయి.భక్తుల కొంగుబంగారంగా,కోరిన కోర్కెలు తీర్చే భగవంతుడిగా విరజిల్లుతున్న శ్రీ కరివీరభద్రస్వామి రథోత ్సవ మహోత్సవాలు వంశపారంపర్య ఆలయ ధర్మకర్తలైన కల్లుదేవకుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుండి తరలిరానున్న భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ కె.రవీంద్రారెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు.గ్రామ పెద్దలైన రఘునాథ్‌రెడ్డి,శివారెడ్డి,మలికార్జున రెడ్డి,యువ నాయకులు విఖ్యాత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే ఆలయాన్ని వివిధ రకాల పూలతో,విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.నేటి సాయంత్రం ఆలయ పురోహితులు,పండితుల ఆధ్వర్యంలో శ్రీవారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తారు.రేపు అనగా గురువారం సాయంత్రం స్వామివారి మహా రథోత ్సవం అశేష భక్తుల మధ్య గ్రామ పురవీధుల గుండా ఊరేగించి భక్తులకు దర్శనభాగ్యం కలిగిస్తారు.ఈ ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఉచిత తాగునీటి సౌకర్యం,అన్నదానం తదితర సౌకర్యాలు కల్పిస్తారు.ఈ వేడుకలలో పాల్గొనడానికి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందుతారు.

## ఘనంగా భూమా జన్మదిన వేడుకలు



**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పుట్టిన రోజు వేడుకలు అంటే కేకలు కట్‌చేసుకోవడం, సంబరాలు జరుపుకోవడం కాదనీ పేద విద్యార్థులకు, అనాధలకు, ముస్లీం మహిళలకు సేవా కార్యక్రమాలు చేసి తనవంతు సహాయంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పుట్టిన రోజు వేడుకలకు అభిమానులు వారు అభిమానాన్ని చాటుకున్నారు. సంఘమిత్రలో ఉన్న అనాధ విద్యార్థులకు అన్నదాన కార్య క్రమంతో పాటు దుప్పట్లును పంపిణి చేశారు. క్లస్టర్ ఇంచార్జీ మంచాల భాస్కర్‌రెడ్డి అధ్వర్యంలో ఈకార్యక్రమంచేపట్టారు. నంద్యాల్లో వున్న 42 వార్డుల్లో ఉన్న ఇంచార్జీలు అయా వార్డుల్లో ఏదో కార్యక్రమాన్ని చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. 19వ వార్డులో ఇంచార్జీ కమల్ ప్లాస్టిక్ రహిత కవర్లను పంపిణి చేశారు. 38వ వార్డు నాయకులు మరాఠి సూరి, వైయస్ఆర్ నగర్‌లో స్నేహ వృద్ధాశ్రమంలో వృద్ధులకు 25 కేజీల బియ్యం, నెలకు సరిపడు సరుకులు పంపిణి చేశారు. 37వ వార్డు ఇంచార్జీ మంజుల వెంకటస్వామి, సుబ్బరాయుడు తదితరులు కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. వైయస్ఆర్ నగర్‌లోని 38వ వార్డులో తాటికొండ బుగ్గరాముడు సమక్షంలో కేక్ కట్‌చేసి పేదలకు సహాయం చేశారు. టిడిపి నాయకులు దేరెడ్డి శివనాగిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, మహేష్‌బాబు, సుంకన్న, పుల్లయ్య, ఇమామ్ వుశేన్, అక్బర్, వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు. నందమూరినగర్‌లో మొగల్ అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. టిడిపి యువత అధ్యక్షులు ముద్దం నాగ నవీన్ అధ్వర్యంలో పేద మహిళలకు రంజాన్ కిట్లు అందజేశారు. పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, టిడిపి ఫ్లోర్ లీడర్ మాబు వలి, కౌన్సిలర్లు నాగార్జున, శ్రీదేవి, జైనాబిలు, అయూబ్‌బాష, ఉప్పరి సురేష్‌కుమార్, మంచాల అవినాష్‌రెడ్డి, గుల్లి బాష, బుజ్జి, బాలు తదితరులు నంద్యాల్లోని గాంధీచౌక్ సెంటర్ బస్టాండ్ ప్రాంతాల్లో వ్యాపారస్థులకు పర్యావరణ పరిరక్ష ణలో భాగంగా తక్కువ మైక్రాన్‌తో తయారుచేసిన ప్లాస్టిక్ కవరు కాకుండా మరోకటి అందజేశారు. సమావేశంలో పట్టణంలో టిడిపి సభ్యులు పాల్గొన్నారు.

## చలువ పందిళ్ల నడుమ మల్లన్న భక్తుల సందడి

**ప్రభాతవార్త కథనంకు విశేష స్పందన**

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్04,ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై వచ్చిన భక్తులు ఎండవేడిమి తగలకుండా చలువ పందిళ్ల నడుమ మల్లన్న భక్తులు సందడి చేస్తునా న్నరు.ఈ క్రమంలోనే మార్చి 30 వతేది నాడు మండుటేండలతో మల్లన్న భక్తులు ఇక్కట్లు అనే కథనం ప్రభాతవార్త ప్రచురించిన సంగతి పాఠకులకు విధితమే.ప్రతి భక్తుడు ముందుగా శ్రీస్వామివారిని దర్శించుకున్న అనంతరం అమ్మవారి దర్శన భాగ్యం కోరకు వెళ్లడం జరుగుతుందని తదనంతరం వెలపలకు అమ్మవారి ఆలయం వెనుక బాగం నుండి భక్తులు రావడం జరుగుతుందని ఎండవేడిమితో భక్తులు అల్లాడిపోతున్నారని చలువ పందిళ్లను ఏర్పాటు చేయాలని భక్తులు దేవస్థానం అదికారులను కోరడం జరుగుతుందని పేర్కనడం జరిగింది.అసలే వేసవికాలం కావడంతో భక్తులు ఎండవేడిమికి తట్టుకోలేక పరుగులు పెడుతున్నారని వివరించ దం జరిగింది. రోడ్డు మీదా పరచిన కొబ్బరి పీచు మ్యాట్‌కు దేవస్థానం నీటి ట్యాంకు ద్వారా తడుపుతూ చల్లగా చేస్తున్నారు.చల్లటి చలువ పందిళ్ల,చల్ల టి కొబ్బరి పీచు మ్యాటు వేయడంతో భక్తులు సందండి చేస్త దేవస్థానం అదికారులకు ప్రత్యేకమైన దన్యవా దములు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## మూడు విడతల్లో మహిళల అర్థిక పురోగాబివృద్ధి మెరుగు



**గిద్దలూరు(కోవెలకుంట్ల)ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** మహళ లందరిని మహరాణులను చేయాలనే తలంపుతోనే రాష్ట్రం అర్థిక పరిస్థితి బాగులేక పోయిన అక్క చెల్లెమ్మలను అర్థికంగా అన్ని విదాలు అదుకోవాలనే లక్ష్యంతో ఇచ్చిన మాట కోసం మాట తప్పకుండా మడమ తిప్పకుండా కరోనా కాలంలో కూడా మూడు విడతల్లో నియోజక వర్గంలోని పొదుపుసంఘాల్లో ఉన్న అక్క చెల్లలమ్మలకు రూ 84కోట్ల 90లక్షలు పంపిణీ చేశామని యంయల్ఎ కాటసాని రామిరెడ్డి అన్నారు. మంగళవారము మూడవ విడత అసరా పంపినీ కార్యక్రమంలో సంజామల మండలంలోని గిద్దలూరు గ్రామంలోని ఫంక్షన్ హాలు నందు యంపిపి పోచా రమాదేవి, గుండ ప్రకాశ్‌రెడ్డి అద్యక్షులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఉపాద్యక్షులు బాబు, ఎస్సి బాబు, కన్వినరు రామచంద్రారెడ్డి, రాజశేఖరెడ్డి, అసుదాలాఖాన్, యంపిడిఓ విజయకుమారెడ్డి, తహశీలుదరాఉ మల్లికార్జునరావు, వైసిపి నాయకులు పోచావెంకటరామిరెడ్డి ముచ్చలపురి దొర,పాల్గొన్నారు. ఈసందర్బముగా నాడు మన ముఖ్యమంత్రి పాదయాత్ర 3648కిలో మీటర్ల నడిచిన సమయంలో మహిళలకు పొదుపు రుణాలు మాఫీ చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి అదికారములోకి రాగనే తూచా తప్పకుండా కరోనా కష్ట కాలంలో కూడా దశలవారిగా మహిళా పొదుపుఎ రుణాలను తీర్చిన ఘనత మన జగనన్నదే అన్నారు.మహిళలను మహారాణులనే చేస్తానని నాడు చెప్పిన విదముగా మట తప్పకుండా మడమ తిన్నకుండా మూడు విడతల్లో పొదుపు సంఘాల మహిళలకు అదుకున్నారని చెప్పారు.మహిళలందరు అర్థిక ంగా అబివృద్ధి చెందాలనే ఒకే లక్ష్యంతో అసరా కింద మిమ్ములను అదుకుంటున్నాడని చెప్పారు.ఇదే కాదు పాదయాత్రలో ఏమైతే చెప్పాడో అన్నింటిని 98శాతము పూర్తి చేశాడని చెప్పారు,జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి అని చెప్పడానికి ఇంత కంటే నిదర్శణము మరోకటి లేదన్నారు.మన ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాల్లో అదిక శాతము మహిళలకే దక్కాయని చెప్పారు. నిత్యము ప్రజల కోసం తప్పించేనాయకుడని చెప్పారు. ఇలాంటి వ్యక్తి 2024లో కూడా ముఖ్యమంత్రి అయితే మనకు మేలని చెప్పారు. అయన రెండవ మాదు సియం అయితే పార్టిలకు ,మతాలకు కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు వస్తాయని చెప్పారు. కాబట్టి ఎన్నికల్లో ఎప్పుడు వచ్చిన పెద్ద ఎత్తు మహిళలు ఓటింగులో పాల్గొని జగనన్నకు బాసటగా నిలువాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం అందించే నాయకుడు అంటే మనకు మన పిల్లల బ్రతుకులకు భరోసా ఉంటుందని చెప్పారు. ఇలాంటి వ్యక్తులు పాలకు కావడము చాలా అరుదని అందుకే మనమందరము అయనకు అండగా నిలువాలని కోరారు. అయితే తెలుగు దేశం నాయకుల వాపును చూసి బలుపు అనుకుంటున్నారని రెండవ మారు కూడా జగనన్న రాజ్యమే అన్నారు.

## పునరుత్థాన పండుగ సందర్బంగా రాష్ట్రస్థాయి వృషభరాజ బండలాగుడు పోటీలు



**నంద్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పునరుత్థాన పండుగ సందర్భంగా గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో రాష్ట్రస్థాయి వృషభరాజ బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ఎమెమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, ప్రముఖ చిన్నపిల్లల డాక్టరు డా.జూపల్లె రాకేష్‌రెడ్డి, ఎంపిటిసి బోరెడ్డి భారతీ, సర్పంచ్ ఈటే ఐజయ్యతో పాటు క్రైస్తవ సంఘ పెద్దలు, యువజన సంఘం అధ్వర ్యంలో ఈ పోటీలు నిర్వహిస్తారు. నాలుగు పండ్ల సైజు వృషభరాజములకు పోటీలు ఈనెల 10వ తేదిన నిర్వహిస్తారు. మొదటి బహుమతిగా రూ.40 వేలు రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, రెండవ బహుమతిగా రూ.30 వేలు గ్రామ వైసీపీ అధ్యక్షులు బోరెడ్డి గోపాల్‌రెడ్డి, నూనెపల్లె వెంకటేశ్వర సీడ్స్ ఉమ్మడి వెంకటరెడ్డిలు, మూడవ బహుమతిగా రూ.20 వేలు పబ్బతి దేవసహాయం అన్నదమ్ముల కుమారులు రంగన్న బ్రదర్స్, రంగారావులు, నాల్గవ బహుమతిగా రూ.10 వేలు మాజీ ఎంపీపీ ఎంసి రాజన్న కుమారుడు రవీంద్రబాబు జ్ఞాపకార్థం, ఐదవ బహుమతిగా రూ.5 వేలు సూరబోయిన సుబ్బరాయుడు కుమారుడు నాగేష్‌లు దాతలుగా ఇచ్చారు.6 పండ్ల సైజు వృషభరాజ బండలాగుడు పోటీలకు ఈనెల 11వ తేదిన నిర్వహిస్తారు. మొదటి బహుమతిగా రూ.45 వేలు మధు చిన్నపిల్లల ఆసుపత్రి అధిపతి డా.జూపల్లె రాకేష్‌రెడ్డి, రెండవ బహుమతి రూ.35 వేలు జేపి ఇన్‌ప్రాస్ ప్రాజెక్టు ఎండి జూపల్లె ప్రభాకర్‌రెడ్డి, మూడవ బహుమతి రూ.25 వేలు పబ్బతి సత్యరాజు ఆనందమ్మ కుమారుడు, దేవదాసు, దేవప్రియంలు, నాల్గవ బహుమతి రూ.15 వేలు చిన్న గుర్రప్ప కుమారుడు బాలయ్యలు, ఐదవ బహుమతి రూ.10 వేలు సర్పంచ్ ఈటే ఐజయ్య, మాజీ సంఘ పెద్ద ఈటే ప్రసాద్‌లు, 6వ బహుమతి రూ.5 వేలు టెక్నికల్ అసిస్టెంట్ కరిముల్లాలు దాతలుగా ఇవ్వనున్నారు.ఈ యొక్క పోటీలకు ఎంట్రీ ఫీజులు రూ.600లు ఉంటుందని పై పోటీలకు వృషభములతో హాజరుకావాలని నిర్వాహకులు తెలిపారు.

## జాతరలో వాహనాల రాకపోలకు అంతరాయం కలుగకుండా చర్యలు- సిఐ

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన తర్తూరు శ్రీ రంగనాథస్వామి ఉత్సవాల సందర్భంగా జాతరలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా వుండేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు సిఐ సుదాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన జాతర జరిగే ప్రాంతాలను పరిశీలించారు. కార్లు, బస్సులు, మోటర్ సైకిల్‌లను పార్కింగ్ చేసేందుకు వేరువేరు స్థలాలను పరిశీలించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా వుండేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. 7 మంది ఎస్ఐలు, 50 మంది పోలీసులు, 20 మంది స్పెషల్ పార్టీ పోలీసులను నియమించామన్నారు. అదే విధంగా నీటి సమస్య తలెత్తకుండా గ్రామపంచాయితీ తీసుకునే చర్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటసుబ్బయ్య, సర్పంచ్ నాగిరెడ్డిలు పాల్గొన్నారు



## టిడిపిలోకి వలుసల వెల్లువ



**కల్లూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పాత కల్లూరు 33, 34వార్డు నిర్మల్ నగర్‌కి చెందిన 100 కుటుంబాల యువకులు వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో బ్రహ్మణపల్లె నాగిరెడ్డి,జయప్రకాష్, హరి, పోలిశెట్టి యశ్వంత్, హరిప్రసాద్, గణేష్‌ల అధ్వర్యంలో గౌరు చరిత వెంకటరెడ్డి దంపతుల సమక్షంలో పార్టీలో చేరారు. వీరిని టిడిపి కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా గౌరు దంపతులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనలో ప్రజలు విసిగెత్తిపోయారని, ఏఒక్క వర్గం కూడ సంతృప్తికరంగా లేరని తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని, నారాచంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ప్రసిడెంట్ యన్‌వి రామకృష్ణ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, నియోజకవర్గ ముస్లీం మైనార్టీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఏర్పడి సంవత్సరం అయినా అభివృద్ధికి నోచుకోని నంద్యాల



**నంద్యాల విద్య, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం నేటికి జిల్లా ఏర్పడి సంవత ్సరం అయింది.జిల్లా ఏర్పడినప్పటి నుండి ఈనాటి వరకు ఎలాంటి అభివృద్ధి జరగకపోవడం చాల బాధకరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఊకొట్టు శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలక పక్షం, ప్రతిపక్షం నంద్యాల జిల్లాను అభివృద్ధి చేశామని ప్రకటనలు ఇచ్చుకుంటున్నారని ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. దివంగత ప్రధాన మంత్రి పివి నరసింహారావు ప్రధాని హోదాలో ఉన్నప్పుడు రైల్వేలైన్ మీటర్‌గేజ్ నుంచి బ్రాడ్‌గేజ్‌కి మార్చడం, నేషనల్ సీడ్ ్స, మహానంది అగ్రికల్చర్ ఫారం, వెలుగోడు, గోరుకల్లు, ఆలగనూరు రిజర్వాయర్‌లను ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు, తాగునీరు సమృద్ధి అందేవిధంగా ఏర్పాటు చేశారన్నారు. కర్నూలు – చిత్తూరు జాతీయ రహదారి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. పాలకపక్షం చేసిన అభివృద్ధిలో ఇంతవరకు ఏ ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి అయిందా అంటూ ప్రశ్నించారు. మున్సిపాలిటి చెత్తపన్ను, కరెంటు బిల్లు, ఇంటిపన్నులతో అసంబద్ధతంగా పాలిస్తున్న పాలకపక్షం నేడు గడప గడపకు తిరుగుతున్నారే తప్పా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తమ ఇంటిముందు వున్న మురికి కాల్వల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు రోగాబారీన పడుతున్నారని ఎమ్మెల్యే, ఎంపీలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు అరోపించారు. సమావేశంలో కిసాన్ సెల్ అధ్యక్షులు బి శివారెడ్డి, ఉపాధ్యక్షులు ఆనందరావు, బొగ్గులైన్ ప్రసాద్, అబ్దుల్ ఖాదర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని చితకబాదిన హెచ్ఎం ?

**ఆదోనిటౌన్, ఏప్రిల్04, ప్రభాతవార్త ;** పట్టణశివారులోని హనుమాన్ నగర్‌లోని ఓ పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినిని చితకబాదాడు. తరగతి గదిలో అల్లరి చేస్తుండడంతో తోటి విద్యార్థులతో పాటు కట్టి తీసుకొని బెదిరిస్తూ కొట్టడంతో ఆ బాలిక ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యింది. వెంటనే ఆ బాలికను తోటి విద్యార్థులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై బాలికల తల్లిదండ్రులను విలేకరులు అడుగగా, వారు ఈ విషయాన్ని చెప్పడానికి నిరాకరించారు. విద్యార్థినిని కూడా కొట్టారా లేదా అని అడిగినా కూడా ఆ విద్యార్థిని చెప్పలేకపోయింది. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయుడు సునీల్‌రాజ్‌కుమార్‌ను వివరణ కోరగా, విద్యార్థిని అల్లరి చేస్తూ కింద పడిందని, గమనించిన తాను ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయించి ఇంటికి పంపించినట్లు చెప్పారు.

## వైకాపా నాయకులతో పలువురిని కలిసిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా



**వెలుగోడు,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పట్టణంలోని వై.యస్.ఆర్.సి.పి. సీనియర్ నాయకులు మండ్ల శంకర్‌రెడ్డి, సీనియర్ కరస్పాండెంట్ మండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, మండ్ల వెంగళరెడ్డిని వారి నివాసాలలో మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం ఉదారు శ్రీనువాసరెడ్డి, గొల్ల హుశేనప్పలను మర్యాద పూర్వకంగా కలిశారు. వీరంత ప్రస్తుతం స్థబ్దంగా ఉండడంతో మాజీ ఎమ్మెల్యే వారిని కలిసి రాజకీయాలు, పార్టీలపై చర్చించుకున్నట్లుగా తెలిసింది. బుడ్డా వరుసగా సీనియర్లతో కలువడంపై నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు ఏమైనా జరుగుతాయా అనే చర్చలు వినిపిస్తున్నాయి.

## మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చాలి

**మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు**

**కర్నూలు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు,జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులను ఆదేశించారుమంగళవారం కలెక్టరేట్ లో మినీ కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై.. జిల్లాస్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్, సెబ్ స్పెషల్ ఆఫీసర్ కృష్ణ కాంత్ పటేల్ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు మరియు కళాశాలల్లో డీఈవో మరియు వైద్య ఆరోగ్య శాఖ వారు మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, తద్వారా కుటుంబ వ్యవస్థ దుర్బలం కావడం వంటి అంశాలను తెలియజేస్తూ.. మత్తు పదార్థాల నియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడం డ్రగ్ ఇన్స్పెక్టర్ జిల్లాలో ప్రతి మెడికల్ షాప్ నందు మరియు ఇతర దుకాణాలలో మాదక ద్రవ్యాలు నిషిద్ధ మందులు మరియు ప్రాంతాలలో అమ్మకాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలీసు వారు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా గురించి నిఘా ఉంచి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు, వ్యవసాయ శాఖ మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు జిల్లాలో గంజాయి ఇతర మత్తు పదార్థాల పంటల అక్రమ సాగుబడి నీ నివారించి అలాంటి రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా జీవనోపాదులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో అక్కడక్కడ గంజాయి పంటను పండించి అక్రమ సంపాదనకు ఆలోచించేవారికి కౌన్సిలింగ్ ఇచ్చి ప్రభుత్వ పథకాల ద్వారా అంది జీవనోపాదులు వైపు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ, డ్రగ్ ఇన్స్పెక్టర్, డీఈవో, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.